
www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**ప్రజావాణి వినతులపై వెంటనే చర్యలు చేపట్టాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి.**




3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 362 | మంగళవారం | 22 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4




# ఇల్లు అనుమతితో.. హోటల్ నిర్మాణం

- కమర్షియల్ భవనానికి అధికారుల అండ
- సర్కిల్ 20 అధికారుల నిర్వాకం




శేరిలింగంపల్లి, తొలిఅడుగు ఏప్రిల్ 21: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండా పూర్ డివిజన్ పరిధిలో రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ భవన నిర్మాణం పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కామ్లెట్ లేఅవుట్‌లో మసీద్ బండ సిగ్నల్ నుండి రాఘవేంద్ర కాలనీకి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని విజయ్ రెడ్డి అనే వ్యక్తి జీహెచ్ ఎంసీ నుండి ఇల్లు నిర్మాణానికి అనుమతి తీసుకుని, అక్కడ హోటల్ నిర్మాణం చేస్తున్నాడు.

పార్కింగ్ సదుపాయం లేకుండా, నిబంధనలను గాలికి వదిలి నిర్మాణం చేపట్టడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ హోటల్ నిర్మిస్తే ట్రాఫిక్, శబ్ద కాలుష్యం, పార్కింగ్ సమస్యలు తప్పవు" అని ప్రజలు చెబుతున్నారు.

పలుమార్లు ఈ నిర్మాణం విషయంలో జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువే, లంచాల ప్రభావంతో అధికారులు స్పందించకుండా ఉండిపోతున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు. అంతేకాక ఆ సర్కిల్ చైన్ మెన్ అధికారని అడగగా "స్థలం మొత్తం 300 గజాలు. అందులో కేవలం 100 గజాల్లో మాత్రమే షెడ్ వేశారు. మిగిలినది కాలిగానే ఉంది" అంటూ నిర్మాణానికి అండగా నిలుస్తున్న పరిస్థితి మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రెసిడెన్షియల్ అనుమతితో షెడ్ నిర్మాణమే తప్పు అప్పుడు ఎన్ని గజాల వరకు నిర్మించారన్నది ఎలా మినహాయింపు అవుతుంది? అధికారుల బహిరంగ సమాధానాలే ఇప్పుడు అవినీతి 2

తెలుగు రాష్ట్రాలకు

## ప్యాకేజీ



2

తొలిఅడుగు, డెస్క్ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. సరస్వతీ పుష్కరాల సందర్భంగా స్పెషల్ టూర్ ప్యాకేజీని

పోలీసులకు

## మరో సవాల్



**సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ దాడులు.. నిషేధిత ఇంజెక్షన్లు స్వాధీనం**

తొలిఅడుగు, హైదరాబాద్ : మత్తు ముఠా నుంచి పోలీసులకు మరో సవాల్ ఎదురవుతోంది. ఇప్పటివరకు డ్రగ్స్, గంజాయి ముఠా ఆట కట్టించిన పోలీసులకు.. ఇంజక్షన్ల రాకెట్ రూపంలో మరొక పరీక్ష ఎదురవుతోంది. హైదరాబాద్‌లో నిషేధిత ఇంజెక్షన్లు కలకలం సృష్టించాయి. హైదరాబాద్ చదర్ ఘాట్, బండ్లగూడాలో సౌత్ జోన్ టాస్క్ 2

## కలిసి నడుద్దాం



**జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం!**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. జపాన్‌తో ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ-జపాన్ భాగస్వామ్యంతో భవిష్యత్తు ప్రణాళికలకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 2

తెలుగు రాష్ట్రాల్లో...

## అకాల వర్షం.. అపార నష్టం

**- తెలుగు రాష్ట్రాల్లో మామిడి రైతులకు అకాల వర్షాల కోలుకోలేని దెబ్బ**







తొలిఅడుగు, హైదరాబాద్ : ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్ద య్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష 2



## మోదీతో జేడీ వాన్స్ భేటీ

తొలిఅడుగు, న్యూఢిల్లీ : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని నరేంద్ర మోదీతో సోమవారం సమావేశమయ్యారు. ఇరు దేశాల ప్రతినిధుల స్థాయి చర్చల తర్వాత వారిద్దరూ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పన్నుల భారం నేపథ్యంలో వాణిజ్య ఒప్పందాల స్థిరీకరణపై రెండు దేశాలు 2

## ఇస్రో ఖాతాలో మరో ఘనత



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహా లను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ 2

## ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులు




తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్ రేంజ్ మారిపోయింది.. ఒకప్పుడు పరిస్థితి వేరు.. ఇప్పుడు పరిస్థితి వేరు.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయంగా భారత ఖ్యాతి మరింత పెరిగి ంది.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో అన్ని రంగాలు మరింత వృద్ధిలోకి వస్తున్నాయి.. ముఖ్యంగా రక్షణ రంగం 2

## మత్తు కోసం మెడికల్ డ్రగ్



2

తొలిఅడుగు, హైదరాబాద్ : మత్తు కోసం పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ వాడిన ఓ ఇంటర్ విద్యార్థి.. అది వికటించడంతో ప్రాణాలు కోల్పోయా డు. హైదరాబా ద్‌లోని బాలాపూర్‌లో వెలుగు చూసింది ఈ ఘటన. మత్తు కోసం ఇంజక్షన్, ట్యాబ్లెట్లు కలిపి తీసుకున్నారు ముగ్గురు విద్యార్థులు.

# ఇస్రో ఖాతాలో మరో ఘనత

మొదటిపేజీ తరువాయి

విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా వేదికగా ఇలా ట్వీట్ చేశారు. "స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు. మార్చి 13న, ఇస్రో తన మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.

# ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులు

మరింత పుంజుకుంది.. ఒకప్పుడు క్షిపణులు, ఆయుధాలను, రక్షణ రంగానికి సంబంధించిన పలు పరికరాలను దిగుమతి చేసుకున్న భారత్ .. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో అన్ని రంగాలు మరింత వృద్ధిలోకి చేర్చడంతోపాటు శత్రు దేశాలను తలదన్నేలా సాంకేతికతను మెరుగుపర్చుకుంది.. పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ కుట్రలు, కుయుక్తులను చిత్తుచేసేలా నిర్ణయాలను తీసుకుంటూ భారత్ పలు దేశాలకు ఆసరాగా నిలుస్తోంది.. ని

అనునిత్యం చైనా నుంచి దాడులను ఎదుర్కొంటున్న ఫిలిప్పీన్స్ కు భారత్ అండగా నిలిచింది.. భారత బ్రహ్మాస్త్రం బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్‌ను రెండో బ్యాచ్ ను ఫిలిప్పీన్స్‌కు అప్పగించింది. భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి వ్యవస్థలను ఫిలిప్పిన్స్ మెరైన్ కార్పొరేషన్‌కు అప్పగించింది. బ్రహ్మోస్ క్షిపణులకోసం భారత్, ఫిలిప్పిన్స్ మధ్య 2022జనవరిలో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌లో భాగంగా 3 ఎక్స్‌పోర్ట్ వేరియంట్ల బ్రహ్మోస్ మిస్సైల్ వెపన్ సిస్టమ్‌లను అందజేయనుంది. ఒక్కో సిస్టమ్‌లో రెండు మిస్సైల్ లాంఛర్లతో పాటు ఓ రాడార్, ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఈ మిస్సైల్ లాంఛర్ల నుంచి కేవలం పది సెకన్ల వ్యవధిలోనే రెండు మిస్సైళ్లను ప్రయోగించొచ్చు.. అంతేకాకుండా శత్రు దాడులను సులువుగా ఎదుర్కోవచ్చు. భారతదేశ రక్షణ ఎగుమతులకు ఒక ముఖ్యమైన మైలురాయిగా.. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థల రెండవ బ్యాచ్ ను ఫిలిప్పీన్స్‌కు పంపించారు. ఇది ప్రపంచ రక్షణ మార్కెట్‌లో భారతదేశం పాత్రను మరింత పటిష్టం చేస్తుంది. ఏప్రిల్ 2024లో మొదటి బ్యాచ్ డెలివరీ తర్వాత జరిగే ఈ ఒప్పందం, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న భద్రతా సమస్యల మధ్య, దాని రక్షణ సామర్థ్యాలు, ఎగుమతులను బలోపేతం చేయడానికి భారతదేశం విస్తృత వ్యూహంలో భాగంగా మారనుంది.

# తెలుగు రాష్ట్రాలకు ప్యాకేజీ

మొదటిపేజీ తరువాయి

ఈ ప్యాకేజీలో పూరీ జగన్నాథ్, కోణార్క్ సత్యనారాయణ దేవాలయం, గయాలోని విష్ణుపాదం టెంపుల్, వారణాసిలో కాశీ విశ్వనాథ్ ఆలయం, టెంపుల్ కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణదేవి, గంగాహారతిని చూడొచ్చు. అలాగే, అయోధ్య రామమందిరం, హనుమాన్ గర్హి, సరయూ నదిలో హారతి, ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమానికి వెళ్లొచ్చు. భారత్ గౌరవ్ రైలులో ఈ పర్యటన కొనసాగనున్నది. ప్యాకేజీలో పది రోజుల పాటు ఆయా ప్రాంతాల్లో పర్యటన ఉంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, భోనగిరి, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా సాగుతుంది. ఈ ప్యాకేజీలో పర్యటన మే 8న ప్రారంభమవుతుందని ఐఆర్‌సీటీసీ టూరిజం తెలిపింది. ఈ ప్యాకేజీలో తొమ్మిది రాత్రులు, పది రోజుల పర్యటన ఉంటుంది. తొలి రోజు అంటే మే 8న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో మధ్యాహ్నం ఒంటిగంటకు రైలు బయలుదేరుతుంది. రెండోరోజు ఉదయం 2.45 గంటలకు రైలు విజయనగరం చేరుకుంటుంది. ఇక అదేరోజు ఉదయం 9 గంటలకు మల్తీపట్నూర్ స్టేషన్ చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా పూరీ చేరుకుంటారు. హొటల్లో చెకిన్ అవుతారు. లంచ్ పూర్తి చేసుకొని పూరీ జగన్నాథ్‌ఆలయానికి దర్శానికి వెళ్తారు. రెండోరోజు రాత్రి అక్కడే బస చేస్తారు. ఇక మూడోరోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసుకొని కోణార్క్ సూర్యనారాయణ దేవాలయ సందర్శనకు వెళ్తారు. ఆ తర్వాత మల్తీపట్నూర్ రైల్వేస్టేషన్‌కి చేరుకుంటారు. రైలు భువనేశ్వర్, కటక్, బాలాసోర్ మీదుగా రైలు గయాకు బయలుదేరి వెళ్తుంది.



# మత్తు కోసం మెడికల్ డ్రగ్

విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా..మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. ఘటనపై కేసు నమోదు చేసిన బాలాపూర్ పోలీసులు..మత్తు ఇంజక్షన్లు, ట్యాబ్లెట్లు విక్రయిస్తున్న సాహిల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. విద్యార్థి మరణానికి కారణమైన మత్తు ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..మృతుడి కుటుంబ సభ్యులు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక మంది అమాయకులకు ఇలా మత్తు పదార్థాలు ఇచ్చి బానిసలుగా మార్చుకుంటున్నారని..వారిపై చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చెయ్యి దాటిపోతుందని చెబుతున్నారు.

హైదరాబాద్‌లోనే కాదు అటు ఏపీలో కూడా ఈ తరహా మత్తు ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఏపీ ప్రభుత్వం గంజాయిని కట్టడి చేయడంతో మత్తు కోసం కొత్తమార్గాలను అన్వేషిస్తున్నారు. ఇదే క్రమంలో బాపట్లలో మత్తు కోసం పెయిన్ కిల్లర్ మందులను ఇంజెక్షన్ ద్వారా ఉపయోగిస్తున్న యువకులను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయిపై ఉక్కుపాదం మోపడంతో మత్తుకోసం కొంతమంది యువకులు ఇలా పెయిన్ కిల్లర్స్‌ను ఆశ్రయిస్తున్నారని చెబుతున్నారు..పోలీసులు. వేర్వేరు కారణాలతో మెడికల్ షాపులనుండి ట్యాబ్లెట్స్‌ను కొనుగోలు చేసి వాటిని పొడిగా మారుస్తున్నారు. ఆ పొడిని ఇతర లిక్విడ్స్‌లో కలిపి ఇంజక్షన్ రూపంలో తీసుకుంటున్నారు.

మొదటిపేజీ తరువాయి



# అకాల వర్షం.. అపార నష్టం

మొదటిపేజీ తరువాయి

బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని



# పోలీసులకు మరో సవాల్

మొదటిపేజీ తరువాయి

ఫోర్స్ పోలీసులు దాడులు చేసి.. నిషేధిత ఇంజెక్షన్ల విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు. నిందితుల నుంచి 120 మెఫెన్ టెర్మిన్ ఇంజెక్షన్ సిసలు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ మలక్‌పేట్‌కి చెందిన యవార్ హుసైన్ నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 50 నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడిని చదర్ ఘాట్ పోలీసులకు అప్పగించారు. మరో కేసులో బండ్ల గూడాకి చెందిన మొహ్మద్ సల్మాన్, అబ్దుల్ వాలి నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందించింది. దీంతో రంగంలోకి దిగిన సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులు 70 నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని బండ్ల గూడా పోలీసులకు అప్పగించారు. ఏ మందులను అయినా ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి లేకుండా ఉత్పిత్తి చేయడం, విక్రయించడం నేరం. వీటితో ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు హెచ్చరిస్తున్నా.. ఈజీ మనీకి అలవాటు పడ్డ ముఠాలు వీటితో దందా చేస్తున్నాయి. యువతను లక్ష్యంగా చేసుకుని ఈ దంతా చేస్తున్నట్లు తెలుస్తోంది. కాన్పులు, శస్త్ర చికిత్సల సమయంలో రోగికి నొప్పుల బాధలు తెలియకుండా ఈ ఇంజక్షన్లు వాడతారు. దాదాపు ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు మత్తులో ఉండటం వల్ల నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇలాంటి ఇంజక్షన్లను యువత మత్తుకు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ముఠా వీటిని ఎక్కడి నుంచి దిగుమతి చేసుకొని విక్రయిస్తుందన్న దానిపై పోలీసులు ఫోకస్ పెట్టారు.

# కలిసి నడుద్దాం

సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తులు తయారు చేసి భారత మార్కెట్‌తో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చని జపాన్ కంపెనీలకు సూచించారు. దీంతో తెలంగాణ-జపాన్ సంబంధాలు మరింత బలపడతాయని, ఒసాకా బేలో ఉదయించే సూర్యోదయంలా కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం అన్నారు. ఒసాకాతో పాటు ప్రపంచంతో కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, టెక్స్టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో ఉందని, ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ ఆధారంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ సిటీలో మారుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి



# మోదీతో జేడీ వాన్స్ భేటీ

మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా దృష్టిసారించినట్లు సమాచారం. కాగా, అమెరికా-చైనా మధ్య ట్రేడ్ వార్ కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో చైనాతోపాటు పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. భారతీయ వస్తువులపై గతంలో ఉన్న 10 శాతం సుంకాలను 26 శాతానికిపైగా పెంచారు. అయితే భారత్, అమెరికా మధ్య కొత్త వాణిజ్య ఒప్పందాల ఖరారు కోసం కొత్త టారిఫ్‌ను 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన, ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన ప్రత్యేకంగా సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

# ఇల్లు అనుమతితో హోటల్ నిర్మాణం

పరిమితిని బట్టబయలు చేస్తున్నాయి. "ఇల్లు అనే పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ హెూటల్ నిర్మించడం అనైతికం. అధికారులే వారిని సమర్థించడం అసహనకరం. ఇలా కొనసాగితే భవిష్యత్తులో రెసిడెన్షియల్ ఏరియాల్లో నివాసం కష్టంగా మారుతుంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

– తక్షణ చర్యలు తీసుకోవాలి:

ప్రజలు ఈ నిర్మాణంపై వెంటనే విచారణ జరిపి, అక్రమాన్ని నిలిపివేయాలని, సంబంధిత అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ అత్యున్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



మొదటిపేజీ తరువాయి

# ప్రజావాణి వినతులపై వెంటనే చర్యలు చేపట్టాలి : జోనల్ కమిషమర్ ఉపేందర్ రెడ్డి.

తొలిఅడుగు, శేరిలింగంపల్లి : ప్రజావాణిలో వచ్చే వినతులపై క్షేత్ర స్థాయిలో అధికారులు తక్షణమే స్పందించాలని వాటి పరిష్కారాలకు చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం జోనల్ పరిధిలో ప్రజావాణిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురి నుంచి వివిధ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిష్కారం కోసం వెంటనే స్పందించాలని సూచించారు.

శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేర్ లింగంపల్లి , చందానగర్ ,యూసుఫ్

గూడా , పటాన్ చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ .... ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.




# జనగామ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలోపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 21 : జనగామ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో (ధర్మకంచ)నేడు నిర్వహించిన 2015-2016 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులుగా రాజేందర్, మారుతి ప్రసాద్, బాలరాజు,రమేష్, ఆంజనేయులు ,సతీష్ ,నరేందర్, నాగరాజ్, రాములు, నజీరుద్దిన్, అశోక్, పద్మజ, జ్యోతి, విధులు నిర్వహించారు సుమారు 25 మంది విద్యార్థులు 6 నుంచి పది తరగతులకు వివిధ సబ్జెక్టులను చక్కగా బోధించారు.. చివరగా తదనంతరం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను స్వీయ క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు,



సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.

# స్వేరోస్ ఇంటర్నేషనల్ జనగాం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 21 : ఈరోజు తేదీ 21-04-2025 రోజున స్వేరోస్ ఇంటర్నేషనల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి శనిగరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా కమిటీకి స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్ చాతల్లా సదానందం విశిష్ట అతిది స్వేరోస్ ఇంటర్నేషన్ రాష్ట్ర సీనియర్ నాయకులు తాళపల్లి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ స్వేరో ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక్క గొప్ప ఆలోచనతో అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో ఈ యొక్క స్వేరోస్ ఇంటర్నేషనల్ ప్రారంభంచడం జరిగినది అని నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి స్వేరోస్ నెట్వర్క్ ని జ్ఞాన సమాజమే నిర్మాణంగా తీర్చిదిద్దాలని సూచించడం జరిగింది. అనంతరం ఎన్నుకోబడిన జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభినందించడం జరిగింది. స్వేరోస్ ఇంటర్నేషనల్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షులు గా ఫ్యాట రాజు స్వేరో, ప్రధాన కార్యదర్శి గా చాగ అరుణ్ ఉపాధ్యక్షులు మేకల పరమేశ్వర్, దండెపు రఘు, ఎడ్ల సందీప్ ,కోశాధికారి చింత నరేష్ , అధికార ప్రతినిధి వంగాల కుమార్ సోషల్ మీడియా ఇంచార్జి గా దార సందీప్ ను ప్రకటించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ ఇసురం శ్రీనివాస్ , ఎడ్ల రాజు, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్, గబడ నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీయడానికి వేడుకలు

చిరెక్ లో స్పార్క్ మెగా ఆర్ట్, డిజైన్ సైన్స్ ఫెస్టివల్





తొలిఅడుగు, కొండాపూర్: పాఠశాల స్థాయిలో ఉన్నప్పటి నుంచే విద్యార్థుల్లో దాగి ఉ్న వివిధ నైపుణ్యాలను వెలికితీయడంలో భాగంగానే స్పార్క్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ వేడుకలు నిర్వహించామని చిరెక్ ఇంటర్నేషనల్ క్యాంపస్ ప్రిన్సిపాల్ శాంచితా రాహా అన్నారు. కాగా ఈ నెల 19, 20 తేదిల్లో విద్యార్థుల అభ్యాసనపై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆలోచనలకు రూపం ఇచ్చి అనేకమైన ఆవిష్కరణలు చేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు. చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్లో

స్పార్క్ మెగా ఆర్ట్ %డ% సైన్స్ ఫెస్టివల్ రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. 19, 20 తేదీలలో జరిగిన ఈ సైన్స్ ఫెస్టివల్ లో విద్యార్థులు, అధ్యాపకులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నూతన ఆవిష్కరణలు, మ్యాజిక్, టాలెంట్ షోలను ప్రదర్శించారు.

అభ్యాసం వినోదం శక్తివంతమైన భాగస్వామ్యంలో స్పార్క్ ఫెస్టివల్ జరిగింది. ఆర్ట్ %డ% డిజైన్ సైన్స్ ను చాలా అద్భుతమైన పద్ధతిలో ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల నేతృత్వంలోని సైన్స్ ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ రోబోటిక్స్ వర్క్షాప్‌ల నుండి పెయింటింగ్ శైలులు కళారూపాలు, బంకమట్టి, కుండలు, డిజిటల్ ఆర్ట్ షోకేసులు, అలాగే సాకర్, షూటింగ్ విలువిద్య వర్క్షాప్‌లు ఎంతో వేడుక గా నిర్వహించారు. ఆవిష్కరణ-ఆధారిత అభ్యాసంతో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థుల ఏజెన్సీని అభివృద్ధి చేయండి."ఉత్సుకత, సృజనాత్మకత సహకారాన్ని జరుపుకోవడానికి స్పార్క్ ఒక చక్కటి వేదిక అని అన్నారు. ఈ తరహా సైన్స్ ఫెస్టివల్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు దోహదపడుతుందన్నారు.

చిరెక్ సీఈవో డాక్టర్ పీటర్ మెక్‌లాఫ్లిన్ మాట్లాడుతూ ... స్పార్క్ అనేది సబ్జెక్టుల వేడుక గా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్ %డ% డిజైన్ మ్యాథమెటిక్స్ - శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన వేడుక గా చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలు విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు హాజరయ్యారు.

## స్పెషల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ జనగామ జిల్లా కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించడం జరిగింది




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 21 : స్పెషల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ జనగామ జిల్లా కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించడం జర్గింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు తప్పనిసరి ఈ ఇంజెక్షన్ తల్లిదండ్రులు వేయించాలి వారి కొరకు ప్రభుత్వం ఈ నెల 21 నుండి 28 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు అని ఇట్టి అవకాశాని అందరు సద్వినియోగం చేసుకోవాలి అని వారున్నారు ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ జైపాల్ రెడ్డి పిఎచ్సి వైద్యులు డా శ్రీ తేజ, డా మౌనిక , సూపర్వైజర్స్, రమేష్ ఉపేంద్ర, స్టాఫ్ నర్స్ లావణ్య ఎఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి..

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి వినతి పత్రం ఇచ్చిన నందిగామ మండల నాయకులు..




తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారితో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## గజ్వేల్ లో ఘనంగా ప్రారంభమైన సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు,

– నేడు ఒకే వేదికపై సీతారామ ఉమామహేశ్వర కళ్యాణం.





తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 21 : గజ్వేల్ పట్టణంలోని ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఓవైపు రామాలయంలో వైష్ణవ ఆచార్యుల, మరోవైపు శివాలయంలో శైవుల మంత్రోచ్చారణల మధ్య పోటాపోటీగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఎనిమిది శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన గజ్వేల్ రామాలయం ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి గజ్వేల్ రామాలయ పునర్నిర్మాణం విషయమై పట్టణ ప్రజలు తీసుకువెళ్లారు. స్పందించిన కేసీఆర్ వెంటనే 6 కోట్ల వ్యయంతో గజ్వేల్ రామాలయాన్ని, శివాలయాన్ని కృష్ణశిలతో నిర్మించడానికి నిధులు మంజూరు చేసి వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కూడా చేయించారు. భవిష్యత్తులో ఆలయం చుట్టూ మాడవీధులను ఏర్పాటు చేసి గాలిగోపురం నిర్మాణాన్ని చేయడానికి ప్రతిపాదనలు కూడా చేయడం జరిగింది. నూతన నిర్మించిన రామాలయంలో పున ప్రతిష్ట నుంచి భక్తులు మరింత ఉత్సాహంగా ఉత్సవాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ పురోహితులు, దేశపతి రాజశేఖర్ శర్మ, నంద బాల శర్మతో పాటు ఆలయ ప్రధాన పూజారులకు, ధర్మకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అభిమాని ఆరోగ్యం బాగాలేదని... పరామర్శించిన నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : కార్యకర్తలను, అభిమానులను కంటికి రెప్పలా చూసుకునే నాయకుడు అంటే అందరికి అభిమానం ఉంటుంది. మొగలి గిద్ద కార్యకర్త ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభిమాని కిరణ్ అనే యువ నాయకుని ఆరోగ్యం పరిస్థితి సరిగ్గాలేదని తెలియడంతో రాత్రికి రాత్రి 11 గంటలకు అభిమాని కిరణ్ ఇంటికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి చేరుకొని అతన్ని పరామర్శించి ఆరోగ్య విషయం తెలుసుకోవడం జరిగింది. ఎలాంటి అవసరం ఉన్న, ఏ క్షణం లో నైనా తన సహాయ సహకారం అందిస్తానని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో గుట్ట రాజు, అనుమారి రాజు, ఈగ మల్లేష్, కందివనం శివశంకర్ శరత్ జహంగీర్ కళ్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మండలంలోని ఇసుక ర్యాంపులపై కలెక్టర్ కు పిర్యాదు

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్
- బరితెగించిన రేజింగ్ కాంట్రాక్టర్లు సొసైటీలలో వర్గపోర్లు
- గోదావరి నడిబొడ్డున ఇసుక తవ్వకాలు కనులుండి చూడలేని అధికారులు
- మైనింగ్ శాఖ అధికారులే రేజింగ్ కాంట్రాక్టర్ల కు అండా.. దండా..
- విచారణ చేపడతామని జిల్లా కలెక్టర్ హామీ







తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 21: ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్ జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా

మణుగూరు మండలం పరిధిలోని ఇసుక ర్యాంపు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. స్థానిక ఆదివాసీల సొసైటీలలో వర్గాలుగా చీల్చి, పలు దాడులకు పేరేపిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్ల పై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులను తక్షణమే నిలుపుదల చేసి, రేజింగ్ కాంట్రాక్టర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా సాంబాయిగూడెం, విజయనగరం, అనంతారం, అన్నారం, పద్మగూడెం, చినరాయిగడెం, మొదలగు మండల పరిధిలో నిర్వహిస్తున్నటువంటి ఇసుక ర్యాంపుల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. గోదారమ్మ నడి బొడ్డున మిషనరీలతో తవ్వకాలు చేస్తూ.. టిప్పర్లతో డంపింగులు చేస్తూ.. సొసైటీ సభ్యులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు. ఇట్టి విషయమై పలువురు ప్రశ్నించగా.. వారిపై సొసైటీ కమిటీ మెంబర్లను ఉసుగొల్పి, రెచ్చగొట్టి, తోటి సభ్యులపై పలు దాడులు జరిగే విధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు పేరేపిస్తున్నారు. రేజింగ్ కాంట్రాక్టర్ల ఆధిపత్యం పోరుకోసం అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ.. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రక్తపాతం సృష్టిస్తున్నారు. రోడ్లపై అతివేగంతో యాక్సిడెంట్ లు చేయడమే కాకుండా.. పల్లెల్లో కూడా స్థానిక ప్రజలకు ప్రాణ భయం పుట్టిస్తున్నారు. ఇలా ఎవరికి ఇష్టమొచ్చినట్లుగా రేజింగ్ కాంట్రాక్టర్లు చలామణి అవుతూ.. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అంతే కాకుండా.. ఇసుక లోడింగ్ విషయంలో ఒక లారీ సీరియల్ పెట్టినందుకు 1500/- రూపాయలు చొప్పున 2 బకెట్ లకి 1500/- రూపాయల చొప్పున 3000 /- రూపాయలు వసూలు చేస్తూ.. ఒక లారీకి మొత్తం అక్షరాల 4500/- రూపాయలు వసూలు పాల్పడుతున్నారని, బాధిత లారీ డ్రైవర్లు వాపోతున్నారు. వైలేషన్ జరుగుతుందని న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులను లోపలికి కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. కావున ఇట్టి ఇసుక ర్యాంపులపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టవలసిందిగా ఆదివాసీ సంకేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడమైనది. ఈ యొక్క పిర్యాదు పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో ఇసుక ర్యాంపులపై విచారణ జరిస్తామని, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడమైనది.

## స్పెషల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ జనగామ జిల్లా కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించడం జరిగింది




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 21 : స్పెషల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ జనగామ జిల్లా కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించడం జర్గింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు తప్పనిసరి ఈ ఇంజెక్షన్ తల్లిదండ్రులు వేయించాలి వారి కొరకు ప్రభుత్వం ఈ నెల 21 నుండి 28 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు అని ఇట్టి అవకాశాని అందరు సద్వినియోగం చేసుకోవాలి అని వారున్నారు ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ జైపాల్ రెడ్డి పిఎచ్సి వైద్యులు డా శ్రీ తేజ, డా మౌనిక , సూపర్వైజర్స్, రమేష్ ఉపేంద్ర, స్టాఫ్ నర్స్ లావణ్య ఎఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి..

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి వినతి పత్రం ఇచ్చిన నందిగామ మండల నాయకులు..**




తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారితో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## గజ్వేల్ లో ఘనంగా ప్రారంభమైన సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు,

**– నేడు ఒకే వేదికపై సీతారామ ఉమామహేశ్వర కళ్యాణం.**





తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 21 : గజ్వేల్ పట్టణంలోని ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఓవైపు రామాలయంలో వైష్ణవ ఆచార్యుల, మరోవైపు శివాలయంలో శైవుల మంత్రోచ్ఛారణల మధ్య పోటాపోటీగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఎనిమిది శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన గజ్వేల్ రామాలయం ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి గజ్వేల్ రామాలయ పునర్నిర్మాణం విషయమై పట్టణ ప్రజలు తీసుకువెళ్లారు. స్పందించిన కేసీఆర్ వెంటనే 6 కోట్ల వ్యయంతో గజ్వేల్ రామాలయాన్ని, శివాలయాన్ని కృష్ణశిలతో నిర్మించడానికి నిధులు మంజూరు చేసి వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కూడా చేయించారు. భవిష్యత్తులో ఆలయం చుట్టూ మాడవీధులను ఏర్పాటు చేసి గాలిగోపురం నిర్మాణాన్ని చేయడానికి ప్రతిపాదనలు కూడా చేయడం జరిగింది. నూతన నిర్మించిన రామాలయంలో పున ప్రతిష్ట నుంచి భక్తులు మరింత ఉత్సాహంగా ఉత్సవాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ పురోహితులు, దేశపతి రాజశేఖర్ శర్మ, నంద బాల శర్మతో పాటు ఆలయ ప్రధాన పూజారులకు, ధర్మకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అభిమాని ఆరోగ్యం బాగాలేదని... పరామర్శించిన నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : కార్యకర్తలను, అభిమానులను కంటికి రెప్పలా చూసుకునే నాయకుడు అంటే అందరికి అభిమానం ఉంటుంది. మొగలి గిద్ద కార్యకర్త ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభిమాని కిరణ్ అనే యువ నాయకుని ఆరోగ్యం పరిస్థితి సరిగ్గాలేదని తెలియడంతో రాత్రికి రాత్రి 11 గంటలకు అభిమాని కిరణ్ ఇంటికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి చేరుకొని అతన్ని పరామర్శించి ఆరోగ్య విషయం తెలుసుకోవడం జరిగింది. ఎలాంటి అవసరం ఉన్న, ఏ క్షణం లో నైనా తన సహాయ సహకారం అందిస్తానని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో గుట్ట రాజు, అనుమారి రాజు, ఈగ మల్లేష్, కందివనం శివశంకర్ శరత్ జహంగీర్ కళ్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మండలంలోని ఇసుక ర్యాంపులపై కలెక్టర్ కు పిర్యాదు

- **ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్**
- **బరితెగించిన రేజింగ్ కాంట్రాక్టర్లు సొసైటీలలో వర్గపోర్లు**
- **గోదావరి నడిబొడ్డున ఇసుక తవ్వకాలు కనులుండి చూడలేని అధికారులు**
- **మైనింగ్ శాఖ అధికారులే రేజింగ్ కాంట్రాక్టర్ల కు అండా.. దండా..**
- **విచారణ చేపడతామని జిల్లా కలెక్టర్ హామీ**







తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 21: ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ పూనెం రమేష్ జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా

మణుగూరు మండలం పరిధిలోని ఇసుక ర్యాంపు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. స్థానిక ఆదివాసీల సొసైటీలలో వర్గాలుగా చీల్చి, పలు దాడులకు పేరేపిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్ల పై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులను తక్షణమే నిలుపుదల చేసి, రేజింగ్ కాంట్రాక్టర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా సాంబాయిగూడెం, విజయనగరం, అనంతారం, అన్నారం, పద్మగూడెం, చినరాయిగడెం, మొదలగు మండల పరిధిలో నిర్వహిస్తున్నటువంటి ఇసుక ర్యాంపుల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. గోదారమ్మ నడి బొడ్డున మిషనరీలతో తవ్వకాలు చేస్తూ.. టిప్పర్లతో డంపింగులు చేస్తూ.. సొసైటీ సభ్యులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు. ఇట్టి విషయమై పలువురు ప్రశ్నించగా.. వారిపై సొసైటీ కమిటీ మెంబర్లను ఉసుగొల్పి, రెచ్చగొట్టి, తోటి సభ్యులపై పలు దాడులు జరిగే విధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు పేరేపిస్తున్నారు. రేజింగ్ కాంట్రాక్టర్ల ఆధిపత్యం పోరుకోసం అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ.. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రక్తపాతం సృష్టిస్తున్నారు. రోడ్లపై అతివేగంతో యాక్సిడెంట్ లు చేయడమే కాకుండా.. పల్లెల్లో కూడా స్థానిక ప్రజలకు ప్రాణ భయం పుట్టిస్తున్నారు. ఇలా ఎవరికి ఇష్టమొచ్చినట్లుగా రేజింగ్ కాంట్రాక్టర్లు చలామణి అవుతూ.. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అంతే కాకుండా.. ఇసుక లోడింగ్ విషయంలో ఒక లారీ సీరియల్ పెట్టినందుకు 1500/- రూపాయలు చొప్పున 2 బకెట్ లకి 1500/- రూపాయల చొప్పున 3000 /- రూపాయలు వసూలు చేస్తూ.. ఒక లారీకి మొత్తం అక్షరాల 4500/- రూపాయలు వసూలు పాల్పడుతున్నారని, బాధిత లారీ డ్రైవర్లు వాపోతున్నారు. వైలేషన్ జరుగుతుందని న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులను లోపలికి కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. కావున ఇట్టి ఇసుక ర్యాంపులపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టవలసిందిగా ఆదివాసీ సంకేమ పరిషత్ మణుగూరు డివిజన్ జాయింట్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడమైనది. ఈ యొక్క పిర్యాదు పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో ఇసుక ర్యాంపులపై విచారణ జరిస్తామని, నిబంధనలను ఉల్లంఘించిన ఇసుక ర్యాంపులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడమైనది.

# అన్నదానం మహాదానం

- శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదానం
- అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన దాస క్రిష్ణయ్య



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : అన్నదానం మహాదానమని దాస కృష్ణయ్య అన్నారు. షాద్ నగర్ కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రతి సోమవారం శివమారుతి గీత అయ్యప్ప మందిరం లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ అన్నదాన కార్యక్రమాన్ని అందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్పవృక్ష ఫౌండేషన్ నిర్వాహకులు నాగిళ్ళ కుమార్, మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్, జి. మల్లికార్జున్, ఆర్.ఎన్. రాజు, మొగి శ్రీధర్ శ్రీనాథ్, పాండు, దేవదాస్, సుమంత్, మల్లేష్, క్రాంతి కుమార్, దేవాలయం మేనేజర్ రాజగోపాల్ పాల్గొన్నారు

# జూలూరుపాడు మండలం పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాపకొల్లు పాఠశాల నందు విద్యార్థులకు సామాజిక భావోద్వేగా శిక్షణ కార్యక్రమం

తొలి అడుగు, జూలూరుపాడు ఏప్రిల్ 21:- మండలంలోని పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాపొల్లు పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో ఏ విధంగా మంచి నడవడిని ఏర్పరచుకోవాలి, విద్యార్థి దశలో ఏ విధంగా జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి, భావుద్వేగాన్ని ఎలా అదుపులో ఉంచుకోవాలి, ఏ విధంగా విలువలను పెంపొందించుకోవాలి,అనే అంశాల పట్ల ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు వై సురేంద్ర గారిచే శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేరా సాహెబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




# సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడు అరెస్ట్

- ఆన్లైన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలు




తొలిఅడుగు, రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 21 : సైబర్ నేరాలకు పాల్పడుతున్న దాసరి మురళి అరెస్ట్ , రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని ఎస్పీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ

మహారాష్ట్ర భివండి కి చెందిన దాసరి మురళి భివండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకుంటు విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భివండికి చెందిన తన స్నేహితులు అయిన విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల తో కలసి ఒక ముఠాగా ఏర్పడి,మురళి అనే ఆన్లైన్ సెంటర్ లను లక్ష్యంగా చేసుకొని మొదటగా ఆన్లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకునేవాడు అని అన్నారు. రోజు వారిగా నాకు ఆన్లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని, మా వారితో నగదు డబ్బులు పంపిస్తాను నాకు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేయాలని నమ్మించి విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల అకౌంట్ లోకి వెళ్లేలా ప్రణాళిక చేసుకొని వారి అకౌంట్ లోకి వచ్చిన నగదు ను ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడేవారు అని అన్నారు.

అందులో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్లైన్ సెంటర్ ను మరియు సిరిసిల్లలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి వారిని మోసం చేయగా అట్టి యజమానులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారని అన్నారు. వేములవాడ పట్టణ పోలీస్లు కేసు నమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నాలుగురు వ్యక్తులువిలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.పరారీలో ఉన్న దాసరి మురళి కోసం వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ రమేష్ సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్,కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా కోరుట్ల వద్ద అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ టౌన్ ఎస్.ఐ రమేష్, సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి..

- జిల్లేడు చౌదరి గూడ మండల మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్..




తొలి అడుగు న్యూస్ -షాద్ నగర్ : జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రం ఆర్య సమాజ్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ వి.భీమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ ప్రారంభ ఉపన్యాసం చేసిన

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ నెల 15 రోజులుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు కానీ ఇంతవరకు వారికి పే స్లిప్పులు ఇవ్వలేదు కూలీ డబ్బులు రాలేదని వాళ్ళు ఏం తిని పనిచేస్తారో ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అడిగారు. ఎర్ర ఎండలో పనులు చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు కనికరం లేకుండా వ్యవహరించడం సరైనది కాదు అని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షలాది రూపాయలు వేతనాలు వస్తున్నాయి, అట్టడుగు పేదలైన కూలీలు ఓట్లు వేసినందుకు మీరు ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగారు, మీరు జీతాలు తీసుకొని గలుగుతున్నారు కానీ ఓట్లేసిన కూలీలనే మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 100 కోట్ల మంది ఉపాధి కూలీలకు రెండు లక్షల 86 వేల కోట్లు అవసరం ఉంటే ఉట్టి 86 వేల కోట్లు మాత్రం కేటాయించి చేతులు దులుపుకుంది నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు. పనుల దగ్గర కనీస వస్తులైన మంచి నీళ్లు నీడ కోసం టెంటు వైద్య కిట్టు పారా గడ్డపార గంపలు లాంటివి ఎలాంటివి ఏర్పాటు చేయకుండా ఉపాధి కూలీలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని దుయ్యబట్టారు. ఉపాధి కూలీలకు 200 వందల రోజులు పనులు కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా 700 వందల రూపాయలు కూలివ్వాలి రవాణా సౌకర్యం కల్పించాలని అలాగే 8 వారాలుగా పెండింగ్లో ఉన్న బిల్స్ అన్ని విడుదల చేసి వెంటనే వారి అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు జిల్లాల వెంకటేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వేతనాలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని

టిఎడిఎ ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా వి భీమయ్య అధ్యక్షులుగా కే లింగం ఉపాధ్యక్షులుగా కే రామచెంద్రి యాదమ్మ కార్యదర్శిగా ఎం కృష్ణ

సహాయ కార్యదర్శిగా కృష్ణయ్య సురేష్ కోశాధికారిగా పి బాలు కమిటీ సభ్యులుగా మరో ఏడు మందిని ఎన్నుకున్నారు. మహాసభ అనంతరం సమస్యలపై ఎంపీడీవో గారికి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ మీరిచ్చిన డిమాండ్లన్నీ కూడా ఉపాధి హామీ పీడీకి రాసి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాల్ రాజ్ జంగయ్య నర్సమ్మ సునీత గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం పాపయ్య వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నుండి అదిలాబాద్ కు బదిలీపై వెళుతున్న సీనియర్ సివిల్ జడ్జి సీఎం. రాజ్యలక్ష్మి..

- షాద్ నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం..
- నూతన అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సీఎం రాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించిన న్యాయవాదులు..
- పెన్ను నడవాల్సిందే పని జరగాల్సిందే..కక్షిదారులకు న్యాయం అందించాల్సిందే... సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి..





తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : ప్రభుత్వ జీతం తీసుకుంటున్నందుకు చేతిలోని పెన్ను నడవాల్సిందే... పని జరగాల్సిందే... కక్షిదారులకు న్యాయం అందించాల్సిందే అంటూ షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి అదిలాబాద్ కు బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి భావోద్వేగంగా ప్రసంగించారు. షాద్ నగర్ పట్టణ కోర్టు కాంప్లెక్స్ లోని సీనియర్ సివిల్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి ఆదిలాబాద్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నర్వ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పట్టణ న్యాయవాదులందరూ న్యాయవాద బార్ అసోసియేషన్ లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ జిల్లా జడ్జి పి. ఆంజనేయులు, సీనియర్ సివిల్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీడ్కోలు సమావేశ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ సీనియర్ న్యాయవాదులందరూ సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మితో కోర్టు అనుభవాలను పంచుకొని, ఆమె పనితీరును అద్భుతంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులందరూ మాట్లాడుతూ ఒక జడ్జిగా ఆమె అద్భుతమైన తీరును కనబరిచారని, కక్షిదారులకు సంపూర్ణ న్యాయం చేశారని, అలుపన్నదే లేకుండా నిరంతరం కక్షిదారులకు న్యాయం జరిగేలా పనితీరును కనబరిచారని, ఆమె బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమైన విషయమే అయినప్పటికీ, ప్రభుత్వ ఉద్యోగులకు ఇలాంటి బదిలీలు సహజమే అని, ఆమె ఎక్కడ పనిచేసిన ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఆమెకు మెండుగా ఉండి, సంపూర్ణ ఆరోగ్యంతో న్యాయవ్యవస్థలో ఆమె తన సేవలు ఇలాగే కొనసాగించాలని, ఆ భగవంతుని ఆశీర్వాదం వలన తిరిగి జిల్లా జడ్జిగా పదోన్నతి చెంది షాద్ నగర్ పట్టణానికి రావాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు. వీడ్కోలు సమావేశం సందర్భంగా షాద్నగర్ పట్టణము నుండి ఆదిలాబాద్ కు బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన విలువలతో కూడిన న్యాయవాదులు ఉన్న బార్ అసోసియేషన్ షాద్ నగర్ బార్ అసోసియేషన్ అంటూ, అటు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా, ఇటు సీనియర్ సివిల్ జడ్జిగా కోర్టులో పనిచేసినంతకాలం షాద్ నగర్ పట్టణ న్యాయవాదులు అందించిన సహకారం మరువలేనిది అంటూ, న్యాయవాదుల సహకారం లేకుండా ఇంతకాలం పాటు ఒక న్యాయమూర్తిగా పని చేయడం చాలా కష్టమైన పని అంటూ న్యాయవాదులందరికీ ఆమె తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ జీతం తీసుకుంటున్నందుకు పెన్ను కదలాల్సిందే... పని జరగాల్సిందే... కక్షిదారులకు న్యాయం అందించాల్సిందే అంటూ, ఒక న్యాయమూర్తి కావడం నిజంగా తనకు ఆ దేవుడిచ్చిన వరం అంటూ, తను ఎక్కడికి వెళ్లినా కక్షిదారులకు న్యాయం జరగడం కోసం పనిచేస్తానని, న్యాయ వ్యవస్థలో తీర్పులు కొందరికి అనుకూలంగా ఉన్న, కొందరికి వ్యతిరేకంగా ఉన్న ఒక కోర్టులో కాకున్నా, పై కోర్టులోనైనా కచ్చితంగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా జడ్జి ఆంజనేయులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధీరజ్ కుమార్ లు ప్రసంగిస్తూ సీనియర్ సివిల్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి పనితీరును మెచ్చుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మిని శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వడగాలుల వల్ల ఇంటి కప్పు రేకులు కూలిపోయిన షెడ్డు.

- నిరుపేద కుటుంబానికి చెందిన గుండేటి సరిత.. పెద్ద పాపయ్య పల్లి.
- ఆ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.?
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.








తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 21 : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన గుండేటి సరిత-శివ ఇంటి కప్పు ఇటీవల అకాలగాలి వాన బీభత్సవానికి ఆ ఊరిలోని నిరుపేద కుటుంబానికి చెందిన గుండేటి సరిత -శివ ఇంటి పై కప్పు రేకులు మొత్తం పగిలి పోవడతో ఆ నీరు పేద కుటుంబం రోడ్డును పడాల్సి వచ్చింది. వారు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. కాబట్టి ఈ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, గ్రామ ప్రజల తరపున, ప్రభుత్వం తరుపున, అధికారుల తరఫున హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ చొరవ తీసుకొని వీరికి ప్రభుత్వం తరఫున ఈ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించ గలరని వేడుకుంటున్నాము.

# డయాలసిస్ రోగులకు ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వాలి



- బానోత్ దుర్గాప్రసాద్ డిమాండ్

తొలి అడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 21 : జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న పీహెచ్సీ ని సిహెచ్సిగా ఏర్పాటు చేసి డయాలసిస్ సౌకర్యం కూడా కల్పించి డయాలసిస్ రోగులకు ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వాలని ఆయన అన్నారు రోగులకు పింఛన్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ ఆరోపించారు. సోమవారం ఆయన జూలూరుపాడు మండల హెడ్ క్వార్టర్ లో మాట్లాడుతూ డయాలసిస్ రోగులకు ?2000 పెన్షన్ ఇవ్వాల్సిన ప్రభుత్వం చాలా మందికి పెన్షన్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డయాలసిస్ చేసుకుంటున్నా రోగులకు పెన్షన్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. ఆంధ్రాలో డయాలిసిస్ రోగులకు అక్కడి ప్రభుత్వం పెన్షన్ లిస్తుందని ఇక్కడ మాత్రం రోగులను గాలికి వదిలేసారని ఆరోపించారు. వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని లేని పక్షంలో బిజిబిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షుడు చరణ్ నాయక్, రాంబాబు నాయక్, బిజిపిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసలు జమ్మికుంట కి ఏమైంధీ ?

- వరుస రోడ్డు ప్రమాదాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పట్టాన ప్రజలు
- ఇ ప్రమాదాలు జరగడానికి ట్రాఫిక్ సమస్యల లేక మైనర్ లు వాహనాలు నడపడం వలన నా ?
- మరి జమ్మికుంట పోలీస్ వారు చెర్యలు సుకుంటారా ! పట్టణంలో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సమస్యలకు స్వస్తి పలుకుతారా ?



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 21 : ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట నుండి వావిలాల వైపు వెళ్ళు ప్రయాణికుల వాహనదారులకు గతంలో రైల్వే గేటు దాటాలంటే నరకం చూసేవారు దానిని దృష్టిలో పెట్టుకొని ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణం చేశారు. ఈ క్రమంలో ప్రయాణికులు వాహనదారులు అవగాహన లేకుండా కార్లు బైకులు ట్రాక్టర్లు లారీలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నారు ఇందుకుగాను నిత్యం ఏదో ఒక యాక్సిడెంట్ రూపంలో సంఘటనలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారు, ప్రతిరోజు ఒక్క యాక్సిడెంట్ అయిన జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జిపై అవుతోంది బయటకు వెళ్లాలంటే మృత్యువు ఏ రూపంలో వస్తుందో అని ప్రయాణికులు భయపడుతున్నారు. కారణం వాహనదారులకు అనుభవం అవగాహన లేకపోవడమే. ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో వావిలాల వైపు నుండి జమ్మికుంటకు వస్తున్న కారు రాంగ్ రూట్లో వచ్చి కొత్తపల్లి వైపు వెళ్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ కు భుజానికి తీవ్ర గాయం అయింది. ఇందుకు కారణం కారు రాంగ్ రూట్లో రావడమే ఇటువంటి యాక్సిడెంట్లను దృష్టిలో పెట్టుకొని అధికారులు పోలీసులు వాహనదారులపై ఒక కన్నేసి రాంగ్ రూట్లో వెళ్లే వారికి చలాన్లు విధిస్తూ అధిక స్పీడుతో ప్రయాణికులను భయాందోళనలకు గురి చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను సైతం పై ఓవర్ బ్రిడ్జి పై ఒక పోలీసును ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు.

# ఎరెం రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

గుండాల ఏప్రిల్ 20 (తొలిఅడుగు న్యూస్ ):- గుండాల మండలం సాయనపల్లి గ్రామ శాఖ సభ్యులు ఎరెం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు, వారి కుటుంబ సభ్యులను సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు పరామర్శించి సంతాపం తెలిపి వారిని ఓదార్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎరెం రమేష్ సిపిఎం పార్టీ సభ్యుడిగా ఉంటూ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు, క్రమశిక్షణ కలిగిన కార్యకర్త

మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు, ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోలెం గోపి, మాజీ సర్పంచ్ దుగ్గి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో చిక్కిన మణుగూరు పోలీస్ స్టేషన్ సీఐ.



తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 21: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు రక్షక భట నిలయములో నమోదైన ఒక భూమికేసులో ఫిర్యాదుధారుని మరియు అతని బంధువు పేర్లను నిందితులుగా చేర్చకుండా ఉండటానికి అధికారిక అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుదారుని నుండి రూ. 4,00,000/- డిమాండ్ చేసి, రూ. 1,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన మణుగూరు రక్షక భట నిలయ అధికారి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) - ఎస్. సతీష్ కుమార్ మరియు బిగ్ టీవీ రిపోర్టర్ - ఎం. గోపి. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్( 9440446106) ఫేస్ బుక్ మరియు ఎక్స్ " ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. "ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును."

# ప్రైవేట్ ఇంటర్ కాలేజీల దుర్మార్గాలను అరికట్టాలని డిఐఈవోకు వినతి

తొలిఅడుగు నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ ఇంటర్ కాలేజిల దుర్మార్గాలను అరికట్టాలని కోరుతూ టీజీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాకముందే కొన్ని ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ముందుగానే అడ్మిషన్లు ప్రారంభించి,వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు విశ్రాంతి కోల్పోయి,ఒత్తిడితో చదువుపై మనస్సు నిలుపలేని స్థితికి చేరుతున్నారు. అడ్మిషన్ పేరుతో తల్లిదండ్రులపై అధిక మొత్తంలో ఫీజులు వేసి,గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసేమని తదుపరి కాలేజీ మారే అవకాశాన్ని కోల్పోయేలా చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఈ చర్యలు విద్యా రంగాన్ని వ్యాపారంగా మలుచే దురుద్దేశంతో కొనసాగుతున్నాయన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అడ్వాన్స్ ఫీజులు వసూలు చేసే కళాశాలలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డి ఐ ఈ ఓ సానుకూలంగా



స్పందించి నోటీస్ లు అందించి తలిదండ్రులు మోసపోకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నిఖిల్, వినయ్, దేవేందర్ తదుతరులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



తొలిఅడుగు నిజామాబాద్ ప్రతినిధి: గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రైతు మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్ కుమార్,తుమ్మల నాగేశ్వరావు తో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతులకు కావాల్సిన పరికరాలు,ఉత్పత్తులు,సీడ్, ఫర్టిలైజర్ స్టాల్స్,వ్యవసాయ,ఉద్యానవన శాఖలతోపాటు సెరికల్చర్,ఆయిల్ ఫెడ్ ,అనుబంధ శాఖల స్టాల్స్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు రైతులకు నూతన సాంకేతిక విధానాలతో , సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు మహోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. రైతు లేనిదే దేశం లేదని అలాంటి రైతన్నల పట్ల చిన్నచూపు చూడొద్దని అన్నారు. అకాల వర్షల కారణంగా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం పసల్ బీమా యోజన కింద ఇస్తున్న నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ సూచించారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాలనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలని సూచించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 12 వేలు సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు .

# బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ

తొలిఅడుగు నిజామాబాద్ ప్రతినిధి: బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ అని హిందువులను వంచించే పార్టీ కాంగ్రెస్ అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ సామాన్య ముస్లిం ల కోసమే వక్ఫ్ చట్టం, ఇది ఓవైసీ కోసం కాదని అన్నారు. మహమ్మద్ ఘోరీ సమయంలోనే ఈ ప్రక్రియ




– నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్

మొదలయ్యిందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు పేదలకు విద్యా వైద్యం కోసం వెచ్చించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో వక్ఫ్ బోర్డుకు ఓట్ల కోసం న్యాయపరమైన హక్కులు ఇచ్చారు అని ఆరోపించారు. దీంతో అనేక అక్రమాలు జరిగాయనీ వక్ఫ్ చట్టం ఏ రకంగా అన్యాయమో ముస్లిం లీడర్లు చెప్పాలి అని ఎంపీ కోరారు. వక్ఫ్ చట్టాన్ని 1995లో పివి నర్సింహ రావు,సోనియా గాంధీ లు భయంకరంగా మార్చారు అన్నారు. రైతులు సాగు భూములను వక్ఫ్ కిందకు మార్చారు దానివలన రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముస్లింలలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసమే చట్ట సవరణ జరిగిందని దానిని ముస్లింలు కూడా హర్షిస్తున్నారన్నారు. వక్ఫ్ వ్యతిరేక ర్యాలీ లకు అనుమతులు ఎలా ఇస్తారు అని జిల్లా అధికార యంత్రం గాని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,మహిళా మోర్చా నాయకురాలు స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.